ANDHRA PRADESH POLLUTION CONTROL BOARD

D.No. 33-26-14 D/2, Near Sunrise Hospital,
Pushpa Hotel Centre, Chalamalavari Street, Kasturibaipet,
Vijayawada-520 010. Website: pcb.ap.gov.in

# PUBLIC NOTICE

## Public Notice for Prohibiting, Stocking, Distribution, Sale & Use of Single Use Plastic (SUP) items

Ministry of Environment, Forest & Climate Change has issued notification no. GSR 571 (E), dated 12th August, 2021 vide which manufacture, import, stocking, distribution, sale & use of identified Single Use Plastic (SUP) items shall be prohibited with effect from July 01, 2022.

As per Rules 4(2) of PWM Rules, 2016 (as amended) "The manufacture, import, stocking, distribution, sale & use of following single use plastics (SUP) including polystyrene and expanded polystyrene, commodities shall be prohibited with effect from 1st July,:

a. Ear buds with plastic sticks, plastic sticks for balloons, plastic flags, candy sticks, ice cream sticks, polystyrene (Thermocol) for decoration;

b. Plates, cups, glasses, cutlery such as forks, spoons, knives, straw, trays, wrapping or packing films around sweet boxes, invitation cards, and cigarette packets, plastic or PVC banners less than 100 microns, stirrers;

As per Rules 4(1)(c) of PWM.Rules, 2016 (as amended) "Carry bags made of virgin or recycled plastic, shall not be less than seventy five (75) microns in thickness with effect from 30th Sep, 2021 and one hundred and twenty (120) microns in thickness with effect from 31st Dec, 2022.

The Notice is being issued to inform all Producers, Stockists, Retailers, Shopkeepers, e-commerce Companies, Street Vendors, Commercial Establishments (Malls/ Market place/ Shopping centres/ Cinema Houses/ Tourist locations/ School Colleges/ Office Complexes / Hospitals & other institutions) and general public to stop production, stocking, distribution, sale and use of identified SUP items as per the timelines specified in the said MoEF & CC Notification. Further, necessary action is to be taken by the concerned entities to ensure zero inventory of the aforementioned SUP items by June 30, 2022.

Action, as deemed fit under Environmental Protection Act, 1986 including seizure of goods, levying of Environmental Compensation, closure of operations of industries / Commercial Establishments shall be taken against the violations of the said Notification.

Sd/- Member Secretary

# ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి

డోర్ నం.33-26-14 D/2, సన్ రైజ్ హాస్పిటల్ దగ్గర, పుష్పా హోటల్ సెంటర్,
చలమలవారి వీధి, కస్తూరిబాయిపేట, విజయవాడ - 520 010 వెబ్‌సైట్: pcb.ap.gov.in


## పబ్లిక్ నోటీస్

**ఒకసారి వినియోగించే (సింగిల్ యూజ్) ప్లాస్టిక్ వస్తువుల వాడకం, అమ్మకం, పంపిణీ, నిల్వ చేయడాన్ని నిషేధించిన విషయాన్ని తెలియజేస్తూ జారీ చేస్తున్న పబ్లిక్ నోటీస్.**

గుర్తించిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల తయారీ, దిగుమతి, నిల్వ, పంపిణీ, వాడకం, అమ్మకాలను 2022వ సంవత్సరం జులై 1 నుంచి నిషేధిస్తూ కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ 2021వ సంవత్సరం ఆగస్టు 12న నోటిఫికేషన్ నంబర్ జీఎస్ఆర్ 571 (ఇ) విడుదల చేసింది.

ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ (పీడబ్ల్యూఎమ్) నియమాలు, 2016 (సవరించిన)లోని రూల్ 4(2)ను అనుసరించి "పాలీస్టైరీన్, పాలీస్టైరీన్ బాల్స్‌తో చేసిన థర్మోప్లాస్ట్ వస్తువులు (ఎక్స్‌పెండెడ్ పాలీస్టైరీన్), సరకులతో సహా క్రింద పేర్కొనబడిన ఒకసారి వినియోగించే (సింగిల్ యూజ్) ప్లాస్టిక్ వస్తువుల తయారీ, దిగుమతి, నిల్వ, పంపిణీ, అమ్మకం, వాడకం 2022వ సంవత్సరం జులై 1 నుంచి నిషేధం";

ఎ. ప్లాస్టిక్ స్టిక్స్ ఉండే ఇయర్ బడ్స్, బెలూన్లకు వాడే ప్లాస్టిక్ స్టిక్స్, ప్లాస్టిక్ జెండాలు, క్యాండీ స్టిక్స్, ఐస్ క్రీం పుల్లలు, అలంకరణ కోసం వాడే పాలీస్టైరీన్ (థర్మోకోల్)

బి. ప్లేట్లు, కప్పులు, గ్లాసులు; ఫోర్కులు, చెంచాలు, కత్తులు, స్ట్రాలు, ట్రేలు వంటి వంట పరికరాలు, చుట్టేవి (ర్యాపింగ్) లేదా స్వీట్ బాక్సులకు ఉండే ప్యాకేజింగ్ ఫిల్ములు, ఆహ్వాన పత్రికలు, సిగరెట్ ప్యాకెట్లు, 100 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉండే ప్లాస్టిక్ లేదా పీవీసీ బ్యానర్లు, మిశ్రమం చేసే సాధనాలు (స్టిరర్లు).

ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ (పీడబ్ల్యూఎమ్) నియమాలు, 2016 (సవరించిన)లోని రూల్ 4(1)(సి)ను అనుసరించి "వర్జిన్ లేదా రీసైకిల్ చేసిన ప్లాస్టిక్‌తో తయారుచేసిన క్యారీ బ్యాగులు... 2021వ సంవత్సరం సెప్టెంబరు 30 నుంచి డెబ్బై ఐదు (75) మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉండకూడదు. అలాగే 2022వ సంవత్సరం డిసెంబర్ 31 నుంచి నూట ఇరవై (120) మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉండకూడదు."

కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ జారీ చేసిన పైన పేర్కొన్న నోటిఫికేషన్‌లో తెలిపిన తేదీ నాటికి... గుర్తించిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల ఉత్పత్తి, నిల్వ, పంపిణీ, అమ్మకం, వాడకాలను పూర్తిగా ఆపేయాలన్న విషయాన్ని అందరు ఉత్పత్తిదారులు, స్టాకిస్టులు, చిల్లర వర్తకులు, దుకాణదారులు, ఇ-కామర్స్ కంపెనీలు, వీధి వ్యాపారులు, వాణిజ్య సంస్థలు (మాల్స్/ మార్కెట్ ప్లేస్/ షాపింగ్ కేంద్రాలు/ సినిమా థియేటర్లు/ పర్యాటక ప్రదేశాలు/ స్కూళ్లు/ కాలేజీలు/ కార్యాలయ సముదాయాలు/ ఆసుపత్రులు & ఇతర సంస్థలు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. ఇంకా, పైన పేర్కొన్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులకు సంబంధించి 2022వ సంవత్సరం జూన్ 30 నాటికి ఎలాంటి నిల్వలూ లేకుండా సంబంధిత సంస్థలు అవసరమైన చర్యలు తీసుకోవాలి.

పైన పేర్కొన్న నోటిఫికేషన్‌ను ఉల్లంఘించిన వారిపై పర్యావరణ పరిరక్షణ చట్టం, 1986 ప్రకారం వస్తువులను స్వాధీనం చేసుకోవడంతో సహా పర్యావరణ పరిహారాన్ని విధించడం, పరిశ్రమలు/ వాణిజ్య సంస్థలను మూసివేయడం వంటి తగిన చర్యలు తీసుకోబడతాయి అని తెలియజేస్తున్నాం.

సం/- సభ్య కార్యదర్శి